ఫ్రీ జోన్ తీర్పు.. 'జైల్ భరో'కు పిలుపు

సెప్టెంబర్ 26 తరువాయి

37. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 14 (ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు
2. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : 14(ఎఫ్)ను రద్దు చేయాలని ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేయడంతో నాటి ముఖ్య మంత్రి రోశయ్య 2009, అక్టోబర్ 19న అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు.
- 14(ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు.
- ఉద్యమ తీవ్రతను గ్రహించిన రోశయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ 14(ఎఫ్) తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది.
- దీని తర్వాత కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారి కంగా రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది.

38. కింది వాక్యాలను పరిశీలించండి.
1. హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు
2. ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : జైల్ భరో కార్యక్రమం – 2009, అక్టోబర్ 28
- హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు.
- ఈ కార్యక్రమానికి కేసీఆర్ హాజరయ్యారు. తర్వాత కేసీఆర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.
- ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు

39. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1997, జనవరి 19న హైదరాబాద్‌లోని వివేకవర్ధిని కాలేజీ దగ్గర ఉన్న అశోక్ టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సదస్సు జరిగింది
2. ఈ సదస్సులో గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా – ఆకలి కేకల గానమా' గీతాన్ని పాడాడు
3. 1999, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : 1997, జనవరి 19న హైదరాబాద్ పుత్లీ బౌలిలోని వివేకవర్ధిని కాలేజీ వద్ద ఉన్న అశోక టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సభ జరిగింది. ఈ సభ నిర్వాహకుడు – పాశం యాదగిరి.
- పోలీసులు హత్య చేసిన గులాం రసూల్ స్మార కార్థం ప్రతి సంవత్సరం సభ నిర్వహించాలనే ఉద్దేశంతో ఇక్కడ తెలంగాణ జర్నలిస్టులు ఫోరం ఫర్ ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నారు.
- ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సు కరపత్రం మొదటి వాక్యమే 'సొంత గడ్డపై పరాయి బిడ్డలుగా బతుకుతున్న సోదరుల ఆత్మగౌరవ ఉద్యమం' అని పేర్కొన్నారు.
- ఈ సదస్సులోనే గాదె ఇన్నయ్య 'దగాపడ్డ తెలంగాణ' పుస్తక తొలి సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ సదస్సులోనే గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల గానమా' గీతాన్ని ఆలపించారు. 1997, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు.

40. నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ అనే పాటను ఎవరు పాడారు?
ఎ) గద్దర్ బి) సుద్దాల
సి) దాసరి డి) శ్రీనివాస్ రావ్
జవాబు : ఎ

వివరణ : సభ సందర్భంగా నిర్వహించిన భారీ ప్రదర్శన వల్ల భువనగిరి వీధులు జై తెలంగాణ నినాదాలతో దద్దరిల్లాయి.
- ఈ సభలో గద్దర్ మొదటిసారి నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ పాటను పాడారు

41. నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల్ల – నా తెలంగాణ నా తెలంగాణ పాటను ఏ సభలో పాడారు?
ఎ) సిద్దిపేట బి) సంగారెడ్డి
సి) కామారెడ్డి డి) భువనగిరి
జవాబు : ఎ

వివరణ : 1997 ఆగస్టులో రచయితలు, ఉద్యోగులు కలిసి తెలంగాణపై సిద్దిపేట పట్టణంలో సదస్సు నిర్వహించారు.
- ఈ సభ సమావేశంలోనే నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల్ల.. నా తెలంగాణ నా తెలంగాణ పాట పాడారు.

42. సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి
2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటిదాకా ప్రభుత్వం తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి
3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలి
4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములపై వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 3, 4 సరైనవి
జవాబు : డి

వివరణ : సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాలు
1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి
2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి
3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలి
4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములకు వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్స్‌ను అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలను గిరిజన స్వయం ప్రాంతాలుగా ప్రకటిస్తూ చట్టం చేయాలి. 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపి గిరిజనేతరుల స్వాధీనంలోని గిరిజన భూములన్నీ వెంటనే గిరిజనులకు ఇప్పించాలి
5. తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను, రాజ్యహింసను తక్షణమే నిలిపివేయాలి. అన్ని రకాల పోలీసు బలగాలను తెలంగాణ గ్రామాల నుంచి తక్షణం వెనక్కి పంపించాలి.
6. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలపై నక్సలైట్లు అనే నెపంతో అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి.
7. ప్రభుత్వ రంగంలోని మూసివేయాలనుకున్న పరిశ్రమలకు, నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలకు అదనపు నిధులు కేటాయించి కార్మికులకు యాజమాన్యంలో, నిర్వహణలో భాగస్వామ్యం కల్పించాలి.
8. తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించాలి.
9. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును తెలంగాణ ప్రజల అవసరాలకే వినియోగించాలి
10. తెలంగాణలోని అన్ని రకాల పరిశ్రమల్లో, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల్లో స్థానికులనే నియమించాలి
11. తెలంగాణలో స్వయం ఉపాధి అవకాశాలను చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటు కోసం తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాలకు దామాషా పద్ధతిపై లైసెన్స్, రుణాలను ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి నేరుగా మంజూరు చేయాలి
12. మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భాషా, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి
13. భాషాభివృద్ధిలో భాగంగా తెలంగాణలోని విద్యాసంస్థల్లో అధికార యంత్రాంగం పరిపాలనా రంగంలో, న్యాయవ్యవస్థలో, మీడియాలో తెలంగాణ ప్రజల భాషను ప్రవేశపెట్టాలి. తెలంగాణ ప్రాంతంవారే సభ్యులుగా ఉండే తెలంగాణ భాషాభివృద్ధి బోర్డును నెలకొల్పాలి.
14. తెలంగాణ ప్రాంతంలోని గిరిజన భాషలను క్రమపద్ధతిలో అభివృద్ధి చేయడానికి, లిపి లేని భాషలకు ప్రత్యేకమైన లిపిని తయారు చేయడానికి గిరిజన కళలను, సంస్కృతిని చరిత్రను ప్రాంతాల వారీగా సమగ్రంగా అధ్యయనం చేసి అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేక బోర్డును నియమించాలి
15. తెలంగాణలోని విద్యాసంస్థల్లో బోధిస్తున్న పాఠ్యాంశాల్లో వివిధ సామాజిక వృత్తులకు సంబంధించి నైపుణ్యం, శ్రమపై గౌరవభావం కలిగించే అంశాలను సాంఘికంగా అణిచివేయబడుతున్న పీడిత కులాల చారిత్రక నేపథ్యం, సంస్కృతి, జీవన విధానాన్ని శాస్త్రీయ దృష్టితో, ప్రజాస్వామిక దృక్పథంతో వివరించే అంశాలను చేర్చాలి.
16. తెలంగాణ ప్రాంత ప్రజల సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపి అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి చేసే విధంగా సామాజిక న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆర్థిక విధానాన్ని రూపొందించి అమలు చేయాలి.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

విద్య, ఉద్యోగ సమాచారం

తెలంగాణలో ఫార్మాసిస్ట్ పోస్టులు..

తెలంగాణలో ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్‌బీ) ప్రకటన విడుదల చేసింది.
- **మొత్తం ఖాళీలు:** 632
1. **విభాగాలు:** డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్/డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్– 445 పోస్టులు
2. తెలంగాణ వైద్య విధాన పరిషత్– 185 పోస్టులు
3. ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్– 2 పోస్టులు

అర్హతలు: డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ ఉత్తీర్ణతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 21
- **పరీక్ష తేదీ:** నవంబర్ 30
- **వెబ్‌సైట్:** https://mhsrb.telangana.gov.in

హెవీ వెహికల్ ఫ్యాక్టరీలో..

ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్‌కు చెందిన చెన్నైలోని ఆవడిలో హెవీ వెహికల్ ఫ్యాక్టరీ (హెచ్‌వీఎఫ్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ఒప్పంద ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** సీనియర్ డిజైన్ ఇంజినీర్, డిజైన్ ఇంజినీర్
- **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ డిగ్రీ (ఎలక్ట్రికల్/మెకానికల్) ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయోపరిమితి:** 45 ఏళ్లు మించకూడదు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ప్రకటన వెలువడిన 21 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి
- **వెబ్‌సైట్:** www.avnl.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ ప్రత్యేకం : తెలంగాణ చరిత్ర, ప్రాక్టీస్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్లను తెలిపే అధికరణ?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

644. పంచాయతీలను ఏ అధికరణ ప్రకారం ఏర్పాటు చేశారు?
1. 34 అధికరణ 2. 38 అధికరణ
3. 39 అధికరణ 4. 40 అధికరణ

645. రాజ్యాంగం ప్రకారం మెట్రోపాలిటన్ ఏరియా జనాభా?
1. 10 లక్షలు ఆ పైన
2. 20 లక్షలు ఆ పైన
3. 30 లక్షలు ఆ పైన
4. 5 లక్షలు ఆ పైన

646. రాష్ట్రంలో పల్లె ప్రాంతాన్ని నగర ప్రాంతం చేసేది?
1. నగర పంచాయత్
2. మున్సిపల్ కౌన్సిల్
3. కాఫ్ పంచాయత్
4. నగర కౌన్సిల్

647. మున్సిపాలిటీల్లో ఎలక్షన్స్ నిర్వహించేది?
1. రాష్ట్ర ప్రభుత్వం
2. మున్సిపల్ కార్పొరేషన్
3. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్
4. మున్సిపల్ కౌన్సిల్

648. మున్సిపల్ మెంబర్‌కు కనీస వయసు?
1. 35 2. 25
3. 40 4. 30

649. మున్సిపాలిటీ ప్రతి వార్డు జనాభా?
1. లక్ష ఆపైన 2. 3 లక్షలు ఆపైన
3. 4 లక్షలు ఆ పైన 4. 5 లక్షలు ఆపైన

650. ఒక పంచాయతీలోని పల్లెలో ఎలక్టోరల్ రోల్స్‌లో ఉండేవారిని ఏమంటారు?
1. గురుకుల్ 2. గ్రామ ఉద్యోగ్
3. గ్రామసభ 4. గ్రామ కౌన్సిల్

651. పంచాయతీలో రిప్రజెంట్ చేసే 'ఇంపేరియం ఇన్ ఇంపేరియో' అంటే?
1. స్టేట్ ఇమ్యూనిటీ
2. స్టేట్ లయబిలిటీ
3. రాష్ట్రంలో రాష్ట్రం 4. రాష్ట్ర విభజన

652. స్థానిక సంస్థల పితామహుడని ఎవరిని పిలుస్తారు?
1. లార్డ్ రిప్పన్ 2. లార్డ్ కానింగ్
3. లార్డ్ మింటో
4. లార్డ్ మౌంట్ బాటన్

653. పంచాయతీరాజ్‌పై అశోక్ మెహతా కమిటీని నియమించినప్పుడు ప్రధానమంతి ఎవరు?
1. ఇందిరాగాంధీ
2. మొరార్జీ దేశాయ్
3. చరణ్‌సింగ్ 4. వి.పి.సింగ్

654. ప్రజాస్వామ్యం, అభివృద్ధిపై పంచాయతీ రాజ్ సంస్థల పునర్జీవనం కోసం 1986లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. ఆ సంఘ అధ్యక్షులు ఎవరు?
1. సర్కారియా 2. రాజమన్నార్
3. జి.వి.కె.రావు 4. ఎల్. ఎమ్. సింఘ్వీ

655. 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని లక్షణం కానిది?
1. గ్రామసభ 2. రెండంచెల వ్యవస్థ
3. రాష్ట్ర ఎన్నికల సంఘం
4. స్త్రీలకు సీట్లను రిజర్వు చేయడం

656. భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో ఎన్ని విద్యుక్త అంశాలు కలవు?
1. 29 2. 18
3. 26 4. 28

657. దేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను స్థాపించిన ప్రదేశం?
1. కలకత్తా 2. ఢిల్లీ
3. మద్రాస్ 4. జైపూర్

658. రాజ్యాంగంలోని 12 షెడ్యూల్డ్‌లో గల విద్యుత్ అంశాలు?
1. 20 2. 19
3. 16 4. 18

659. 73వ రాజ్యాంగ సవరణ చట్టంతో ఏ రాష్ట్రం అమల్లోకి వచ్చింది?
1. నాగాలాండ్ 2. ఒడిశా
3. మేఘాలయ 4. మిజోరం

660. సామాజిక అభివృద్ధి పథకం మొదలైన సంవత్సరం?
1. 1959 2. 1950
3. 1957 4. 1952

661. ఆహార ధాన్యాల కమిటీ అధికోత్పత్తి విచారణ సంఘ అధ్యక్షులు ఎవరు?
1. బల్వంతరాయ్ మెహతా
2. అశోక్ మెహతా
3. వి.టి. కృష్ణమాచారి
4. జి.వి.కె.రామ్

662. అశోక్‌మెహతా కమిటీ పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎన్నంచెల విధానాన్ని సిఫారసు చేసింది?
1. 3 2. 4 3. 1 4. 2

663. గ్రామ పంచాయతీలను స్థాపించడానికి రాజ్యాంగం చర్యలు తీసుకోవాలని ఏ అధికరణ తెలుపుతుంది?
1. 73 2. 40 3. 74 4. 64

664. 1964లో దేశంలో నెలకొల్పిన మొదటి పట్టణాభివృద్ధి సంస్థ?
1. ఢిల్లీ 2. బాంబే
3. మద్రాస్ 4. హైదరాబాద్

665. పురపాలక సంఘాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కలుగజేయడం (రాజ్యంగంలోని 9వ భాగంలో చేరుస్తూ) ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేయబడింది?
1. 73వ 2. 40వ
3. 74వ 4. 86వ

666. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ నివేదిక సమర్పించిన సంవత్సరం?
1. 1952 2. 1953
3. 1957 4. 1959

667. ఒక వ్యక్తి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే అతని వయస్సు?
1. 21 సంవత్సరాలు నిండి ఉండాలి
2. 18 సంవత్సరాలు నిండి ఉండాలి
3. 25 సంవత్సరాలు నిండి ఉండాలి
4. 30 సంవత్సరాలు నిండి ఉండాలి

668. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు?
1. 18 సంవత్సరాలు
2. 21 సంవత్సరాలు
3. 26 సంవత్సరాలు
4. పైవేవీకావు

669. జిల్లా కలెక్టర్‌గా శాంతి భద్రతలు నిర్వహించేవారు?
1. జిల్లా పోలీస్ అధికారి
2. జిల్లా మేజిస్ట్రేట్
3. జిల్లా అధికారి 4. ఏదీకాదు

670. గ్రామాధికారుల పదవులు రద్దు చేసిన సంవత్సరం?
1. డిసెంబర్, 1983 2. మార్చి, 1984
3. జనవరి, 1984 4. మార్చి, 1985

671. హైదరాబాద్ నగర కార్పొరేషన్ బడ్జెట్ తయారు చేసేది?
1. మేయర్ 2. కమిషనర్
3. కార్పొరేటర్లు 4. ఆర్థిక శాఖ

672. జిల్లా పరిషత్తులో స్థాయీ సంఘాల సంఖ్య?
1. నాలుగు 2. ఐదు
3. ఆరు 4. ఏడు

673. పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్లను తెలిపే అధికరణ?
1. 243(ఎఫ్) 2. 243(ఈ)
3. 243(డి) 4. 243 19 (ఈ)

674. పంచాయతీరాజ్ ఏర్పాటులో ఎటువంటి పాలన వ్యవస్థ ఉంది?
1. గ్రామస్థాయిలో ఒక అంచె నిర్మాణంగా గల స్థానిక సంస్థలు
2. గ్రామం, బ్లాకు స్థాయిలో రెండంచెల నిర్మాణంగా స్థానిక వ్యవస్థ
3. గ్రామం, బ్లాకు, జిల్లా స్థాయిలో మూడంచెల నిర్మాణంగా గల స్థానిక వ్యవస్థ

675. పంచాయతీరాజ్‌లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రతిపాదించబడని అంశం ఏది?
1. సమస్య గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 30 శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు అన్ని అంచెల్లో రిజర్వేషన్ కల్పించడం
2. పంచాయతీరాజ్ సంస్థలకు నిధులను కేటాయించడానికి రాష్ట్రాలు ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయాలి
3. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నికైన వారు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలను సంతానంగా కలిగి ఉంటే అధికారంలో కొనసాగడానికి అనర్హుడిగా ప్రకటించాలి
4. పంచాయతీరాజ్ సంస్థలో సభ రద్దయితే వెంటనే 6 మాసాల్లో కొత్త ఎన్నికలు నిర్వహించాలి.

676. దేశంలో మొదటగా పంచాయతీరాజ్‌ను 1959, అక్టోబర్‌లో ఎక్కడ ప్రారంభించారు?
1. రాజస్థాన్ 2. తమిళనాడు
3. కేరళ 4. కర్ణాటక

677. 1993లో కొత్త పంచాయతీరాజ్ బిల్లును ఆమోదించారు. పూర్వపు నిబంధనల నుంచి వేరుగా ఎన్నో కొత్త నిబంధనలను చేర్చారు. వీటిలో ఏది నిబంధన కాదు?
1. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి ప్రాథమిక విద్య, సామాజిక అటవీ వంటి అంశాలపై ఎక్కువ సంఖ్యలో కొత్త బాధ్యతలను కల్పించారు
2. ఖాళీగా ఉన్న అన్ని పదవులకు ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి చేశారు
3. పంచాయతీల్లో 1/3 వంతు వరకు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని చట్టపరంగా నిర్దేశించారు
4. పంచాయతీ సభ్యులకు నిరవధికంగా వేతనాలను కల్పించాలని తద్వారా వారి జవాబుదారీతనాన్ని, సకాల విధులను నిర్వర్తించేలా చేయడం

678. ఒక కళాశాల విద్యార్థి తన పట్టణ మున్సిపాలిటీలో ఎన్నికవ్వాలనుకుంటున్నాడు. అతని అభ్యర్థిత్వం ధ్రువీకరించాలంటే ఇతర నియమాలతో పాటు ఏ నియమం కలిగి ఉండాలి?
1. తన కళాశాల ప్రధానోపాధ్యాయుడి నుంచి అనుమతి పొంది ఉండాలి
2. రాజకీయ పార్టీ సభ్యుడై ఉండాలి
3. పేరు ఓటరు పట్టికలో ఉండాలి
4. భారత రాజ్యాంగానికి విశ్వాసంగా, బద్ధుడై ఉంటానని అంగీకారం సమర్పించాలి

679. జతపరచండి.

స్థానిక సంస్థలు	1999లో రాష్ట్రాలు
ఎ. సబ్ డివిజనల్ స్థాయిలో జిల్లా పరిషత్	1. ఆంధ్రప్రదేశ్
బి. మండల ప్రజాపరిషత్	2. అస్సాం
సి. గిరిజన ప్రజాపరిషత్	3. మిజోరం
డి. గ్రామ పంచాయతీలు లేకపోవడం	4. మేఘాలయ

1. ఎ–2, బి–1, సి–4, డి–3
2. ఎ–1, బి–2, సి–4, డి–3
3. ఎ–3, బి–2, సి–1, డి–4
4. ఎ–2, బి–1, సి–3, డి–4

680. 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 కింది వాటిలో దేన్ని చెబుతుంది?
1. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ, ఉపాంత నిరుద్యోగులకు లభ్ధిని చేకూర్చే ఉపాధి అవకాశాలను సృష్టించాలి
2. వయోజనులు ఎవరు పని చేసే సామర్థ్యం కలిగి ఉన్నారో, పని ఆశిస్తున్నారో పని లేని రోజుల్లో ఉపాధిని కల్పించాలి
3. సమర్థ, ప్రభావశీల పంచాయతీరాజ్ వ్యవస్థల ఏర్పాటుకు పునాదులు వేయబడ్డాయి
4. ఎటువంటి వివక్షకు తావు లేకుండా వ్యక్తి జీవనహక్కు, స్వేచ్ఛ, భద్రత, చట్టం ముందు సమానత్వం, చట్టం అందరికీ సమాన రక్షణను కల్పించుటను తప్పక చేసింది

681. కింది ఏ అంశాల పరిధిలో స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం తన నియంత్రణను కలిగి లేదు?
1. పౌరుల ఫిర్యాదులు 2. ఆర్థిక
3. శాసన మండలి
4. సిబ్బంది అంశాలు

682. కింది వివరణలు పరిశీలించండి?
ఎ. భారత రాజ్యాంగంలోని 9వ భాగం పంచాయత్‌ల అంశాలను పొందుపరుస్తుంది. దీన్ని 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ద్వారా చేర్చడం జరిగింది
బి. భారత రాజ్యాంగంలోని 9–ఎ భాగం మున్సిపాలిటీ అంశాలను పొందుపరుస్తుంది. 243–Q ప్రకరణ ప్రకారం రెండు రకాల మున్సిపాలిటీలు ఉంటాయి. అంటే ప్రతి రాష్ట్రంలో ఒక మున్సిపల్ కౌన్సిల్, ఒక మున్సిపల్ కార్పొరేషన్

పై వాటిలో సరైనది?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

683. పంచాయతీ రద్దయితే ఎన్నికలు నిర్వహించాల్సిన కాలం?
1. నెల 2. 3 నెలలు
3. 6 నెలలు 4. సంవత్సరం

684. మొదటి నగర పాలక సంస్థ ఎక్కడ ఏర్పడింది?
1. కలకత్తా 2. మద్రాస్
3. బాంబే 4. ఢిల్లీ

685. ఒక నిర్దిష్ట జిల్లాలోని పంచాయతీ వినియోగించుకోగల పన్నులను, సుంకాలను నిర్ధారించే సూత్రాలను రాష్ట్ర గవర్నర్‌కి సిఫారసు చేసే సంస్థ?
1. జిల్లా ప్రణాళిక కమిటీ
2. రాష్ట్ర ఆర్థిక కమిషన్
3. రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వశాఖ
4. ఆ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ

686. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ (73వ సరవణ) చట్టం 1992 కింది వాటిలో దేన్ని పొందుపరుస్తుంది?
ఎ. జిల్లా ప్రణాళిక కమిటీల నిర్మాణం
బి. అన్ని పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్లు
సి. రాష్ట్ర ఆర్థిక కమిషన్ల ఏర్పాటు
సరైన జవాబును గుర్తించండి.
1. ఎ 2. ఎ, బి
3. బి, సి 4. ఎ, బి, సి

సమాధానాలు

644. 4	645.1	646.1	647.3
648.4	649.2	650.4	651.4
652.1	653.2	654.4	655.2
656.1	657.3	658.4	659.2
660.4	661.3	662.4	663.2
664.1	665.3	666.3	667.1
668.1	669.2	670.3	671.4
672.3	673.3	674.3	675.3
676.1	677.4	678.3	679.1
680.3	681.1	682.1	683.3
684.2	685. 2	686. 3	

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..